Cell: 9440352036 మా ప్రతి అక్షరం - ప్రజల కోసం

# చిత్తూరు ఎక్స్‌ప్రెస్

జాతీయ తెలుగు దినపత్రిక

APTEL/2024/86143

WANTED

స్టాఫ్ రిపోర్టర్లు కావలెను

చిత్తూరు ఎక్స్‌ప్రెస్ దినపత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో రిపోర్టర్లు, జిల్లా కేంద్రాలలో స్టాఫ్ రిపోర్టర్లు కావలెను

ఆయా జిల్లాల్లోని రాజకీయాలు, ఇతర అంశాలపై లోతైన విశ్లేషణలు రాయగల సామర్థ్యం ఉండాలి. అనుభవం,అర్హతను భట్టి ప్రాధాన్యత ఇవ్వబడును

సంప్రదించండి సెల్ : 9440815774

Associate Editor: K L KRISHNAM RAJU | Volume: 6 | Issue : 123 | Tuesday 15.04.2025 | Price : Rs.3/- | Pages : 4

అసోసియేట్ ఎడిటర్ కే ఎల్ కృష్ణంరాజు | సంపుటి: 6 | సంచిక : 123 | మంగళవారం 15. 04. 2025 | వెల : రూ.3/- | పేజీలు 4

### కాంగ్రెస్ ప్రజలను...

## మోసం చేస్తుంది


కంచ గచ్చిబౌలి భూములపై స్పందించిన ప్రధాని మోదీ.. కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై ఫైర్!



హైదరాబాద్, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** హైదరాబాద్‌లోని కంచె గచ్చిబౌలి భూముల వ్యవహారంపై ప్రధాని నరేంద్రమోదీ స్పందించారు. ప్రకృతిని నాశనం చేస్తూ, వన్యప్రాణులకు హానీ చేయడం ఇదే కాంగ్రెస్ పాలనగా మారిందని మండిపడ్డారు. హరియాణా లోని యమునా నగర్‌లో 800 మెగావాట్ల అధునాతన థర్మల్ పవర్ ప్లాంట్ ఏర్పాటు కోసం ఆయన సోమవారం నాడు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రంగా మండిపడ్డారు. 2014 కంటే ముందు కాంగ్రెస్ పాలనను మనం అస్సలు మరిచిపోకూడదని మోదీ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు దేశం మొత్తాన్ని మిగతా 2 లో

### ఏపీలో సుపరిపాలన...

## అందిస్తాం..



గుంటూరు, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** చరిత్రలో ఎప్పుడూ లేని సంక్షేమ పథకాలను ఏపీలో అందిస్తున్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలన తమ లక్ష్యమని ఉద్ఘాటించారు. గత వైసీపీ పాలకులు అమరావతిని ఎడారి అన్నారని మండిపడ్డారు. రాజధానిని ధ్వంసం చేసి పైశాచిక ఆనందం పొందారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం రాకతో ప్రజలు స్వేచ్ఛగా జీవిస్తున్నారని సీఎం చంద్రబాబు తెలిపారు. గత ఐదేళ్లు వైసీపీ పాలనలో భయానక పరిస్థితులు ఉన్నాయని సీఎం చంద్రబాబు ఆరోపించారు. గత ఎన్నికల్లో 94 శాతం అభ్యర్థులు గెలిచారని గుర్తుచేశారు. మళ్లీ ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరిస్తామని అన్నారు. నష్టపోయిన ఏపీని పునర్ నిర్మాణం చేస్తున్నామని అన్నారు. ఏపీలో సుపరిపాలన అందిస్తున్నాం.. పేదలకు అండగా నిలిచామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఇవాళ(సోమవారం) గుంటూరు జిల్లాలో సీఎం చంద్రబాబు పర్యటించారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. జిల్లాలోని పొన్నెకల్లు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో బహిరంగ సభలో సీఎం చంద్రబాబు మాట్లాడారు. అందరం స్వేచ్ఛగా ఉన్నామంటే రాజ్యాంగమే కారణమని సీఎం చంద్రబాబు అన్నారు. 2019-24 మధ్య ప్రజలు ఆనందంగా ఉన్న రోజులే లేవని చెప్పారు. తనలాంటి వాళ్లు కూడా బయటకు రాలేని పరిస్థితి ఉందని అన్నారు. విద్యార్థులు కష్టపడి కాదు.. ఇష్టపడి చదవాలని సూచించారు. అప్పుడే ఉన్నత లక్ష్యాలకు చేరుకోగలరని సీఎం చంద్రబాబు అన్నారు. అంబేద్కర్ చూపిన మార్గంలో అందరూ నడవాలని సూచించారు. మనందరికీ హక్కులు ఉన్నాయంటే.. అంబేద్కరే కారణమని సీఎం చంద్రబాబు అన్నారు. కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన వ్యక్తి అంబేద్కర్ అని అభివర్ణించారు. దళితులకు 8 లక్షల ఎకరాలు పంచిన ఏకైక పార్టీ టీడీపీనేనని ఉద్ఘాటించారు. దళితులకు టీడీపీ ఎప్పుడూ అండగా ఉంటుందని మాటిచ్చారు. రెసిడెన్షియల్ స్కూల్స్ ఆలోచన చేసింది ఎన్టీఆరేనని గుర్తుచేశారు. అంబేద్కర్ ఓవర్సీస్ పథకంలో ఎస్సీ, ఎస్టీ పిల్లలకు ఉచిత విద్య అందిస్తున్నామని తెలిపారు. ప్రతిష్టాత్మక వర్సిటీలు అమరావతికి తరలి వస్తున్నాయని అన్నారు. సబ్ ప్లాన్ ద్వారా దళితుల అభివృద్ధికి కృషిచేస్తున్నామని చెప్పారు. రెసిడెన్షియల్ స్కూళ్లలో మెరుగైన భోజనం, నాణ్యమైన విద్య అందిస్తున్నామన్నారు. దళితులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఆర్థిక సంస్కరణల ద్వారా అభివృద్ధి సాధ్యమని అన్నారు. గతంలో ఐటీ గురించి మాట్లాడితే ఎగతాళి చేశారని చెప్పారు. ఇప్పుడు ఐటీలో మనమే నెంబర్ వన్‌గా ఉన్నామని తెలిపారు. 2047 స్వర్ణాంధ్ర విజన్ తయారుచేశామని అన్నారు. ప్రపంచంలోనే తెలుగుజాతి నెంబర్ వన్‌గా ఉంటుందని సీఎం చంద్రబాబు మిగతా 2 లో

### ఇంగ్లండ్ టూర్‌కు...

## నాయర్ ఉండాలి

### : అంబటి రాయుడు సూచన

నిన్న ఐపీఎల్ మ్యాచ్ లో అదరగొట్టిన కరుణ్ నాయర్
ముంబయి ఇండియన్స్ పై కీలక ఇన్నింగ్స్
ఇంగ్లండ్ టూర్ కు కరుణ్ నాయర్ ను ఎంపిక చేయాలన్న రాయుడు



అమరావతి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** టెస్టుల్లో ట్రిపుల్ సెంచరీ సాధించిన అరుదైన భారత బ్యాటర్లలో ఒకరైన కరుణ్ నాయర్, సుదీర్ఘ విరామం తర్వాత ఐపీఎల్‌లో ఆడిన తొలి మ్యాచ్‌లోనే అద్భుత ప్రదర్శనతో ఆకట్టుకున్నాడు. ఢిల్లీ క్యాపిటల్స్ తరఫున ముంబై ఇండియన్స్‌పై మెరుపు ఇన్నింగ్స్ ఆడిన అతనిపై ప్రశంసల వర్షం కురుస్తోంది. ఈ నేపథ్యంలో, టీమిండియా మాజీ ఆటగాడు అంబటి రాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు. కరుణ్ నాయర్‌ను రాబోయే మిగతా 2 లో

### నేటి నుంచి రాష్ట్రంలో...

## ఎస్సీ వర్గీకరణ అమలు

### : తెలంగాణ మంత్రులు

ఎస్సీ వర్గీకరణను అమలు చేసిన తొలి రాష్ట్రం తెలంగాణ అన్న మంత్రి
జీవో మొదటి కాపీనీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అందించినట్లు వెల్లడి
ఈరోజు నుంచి భారీస్థాయిలో ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వబోతున్నామన్న దామోదర

హైదరాబాద్, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** సుప్రీంకోర్టు తీర్పు వెలువడిన అనంతరం ఎస్సీ వర్గీకరణ ప్రక్రియను వేగవంతం చేశామని, మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేసుకొని ముందుకు వెళ్లామని తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. కొన్ని వేల విజ్ఞప్తులు వచ్చాయని, వాటిని క్షుణ్ణంగా అధ్యయనం చేశామని అన్నారు. సుప్రీంకోర్టు మిగతా 2 లో




### గతంలో సేకరించిన 34 వేల ఎకరాల్లో....

## ఏం చేశారో చెప్పండి

**రాజధానికి మరో 44 వేల ఎకరాలు కావాలట...**
**చంద్రబాబుపై షర్మిల విమర్శలు**
**ఏపీ రాజధాని విస్తరణకు ప్రభుత్వం ఆలోచన**
**మరో 44 వేల ఎకరాలు కావాలంటున్నారని షర్మిల ధ్వజం**
**అంత అవసరం ఏమొచ్చిందని ప్రశ్న**

అమరావతి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** రాజధాని అమరావతి అంశంలో ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్ర సందేహాలు వ్యక్తం చేశారు. గతంలో రాజధాని నిర్మాణం కోసం సమీకరించిన సుమారు 34 వేల ఎకరాల భూమి వినియోగంపై స్పష్టత ఇవ్వకుండా, కొత్తగా వేల ఎకరాలు సేకరించాల్సిన అవసరం ఏమొచ్చిందని ఆమె ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. గత ప్రభుత్వ హయాంలో ల్యాండ్ పూలింగ్ ద్వారా, ఇతర మార్గాల్లో సేకరించిన 34 వేల మిగతా 2 లో



### అంబేద్కర్ స్ఫూర్తితో గ్రంథాలయాలు...

## క్రీడల అభివృద్ధికి కృషి

### : మంత్రి జూపల్లి కృష్ణారావు

కొల్లాపూర్, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** అంబేద్కర్ లాంటి మహనీయుల చరిత్ర, వారి రచనలు, సిద్ధాంతాలు, ఆశయాల గురించి తెలిపే గ్రంథాల కోసం ప్రతీ గ్రామానికి లక్ష రూపాయల చొప్పున నిధులు కేటాయిస్తానని సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు హామీనిచ్చారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా సోమవారం ఆయన కొల్లాపూర్ పట్టణం, పెంట్లవెల్లి మండలం జటప్రోలు గ్రామం, చిన్నంబావి మండల కేంద్రంతో పాటు చిన్న దగడ గ్రామాల్లో అంబేద్కర్ విగ్రహాలకు పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ మిగతా 2 లో



### ప్రజలు ఓడించినప్పటికీ జగన్‌కు...


## బుద్ధి రాలేదు

జగన్ విధ్వంసకర ఆర్థిక విధానాలతోనే చంద్రబాబును ప్రజలు గెలిపించారన్న సీపీఐ నారాయణ
అభివృద్ధి దృక్పథం ఉన్న నాయకుడు చంద్రబాబు అని కితాబు
పీ 4 పథకం కార్పోరేట్లకు మేలు చేస్తుందే కానీ పేదలకు ఎలాంటి ఉపయోగకరం కాదని వెల్లడి

అమరావతి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** ప్రజలు ఓడించినా జగన్మోహన్ రెడ్డికి బుద్ధి రాలేదని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ అన్నారు. గుంటూరు జిల్లా మంగళగిరి మండలం చిన కాకానిలో మిగతా 2 లో



## బహుజనసేన ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



శాంతిపురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 14: భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి ని బహుజనసేన చాలా ఘనంగా నిర్వహించడం జరిగింది. శాంతిపురం మండలం నడిబొడ్డున డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు టపాకాయలు పేల్చి కేక్ కట్ చేసి స్వీట్లు పంచి గొప్పగా నిర్వహించడం జరిగింది. అలాగే కొండతిప్పనపల్లి నందు నూతనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ శిలాఫల కాన్ని స్థాపించడం జరిగింది. ఘనంగా జయంతి ఉత్సవాల్లో నిర్వహించడం జరిగింది అలాగే అబ్బకల దొడ్డి గ్రామం నందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నూతన విగ్రహావిష్కరణ చాలా చాలా ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బహు జనసేన సభ్యులు రాష్ట్ర కార్యదర్శి గోవిందప్ప,చిత్తూరు జిల్లా ఉపాధ్య క్షులు కుమార్,కుప్పం నియోజకవర్గ అధ్యక్షులు వేలు, చిత్తూరు జిల్లా ఆర్గనైజర్ సెక్రెటరీ ఆనంద్, శాంతిపురం మండల ఉపాధ్యక్షులు తిమ్మలాయప్ప, ములకల దొడ్డి అధ్యక్షుడు రాము, శాంతిపురం మండల అధ్యక్షులు గణేష్, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు ప్రభు, ఆటో యూనియన్ లీడర్ మణి,గణేష్ ,వెంకట్, అంబేద్కర్ అభిమానులు ప్రజలు ఈ కార్యక్రమం పాల్గొన్నారు.

## కుప్పం ఇంజినీరింగ్ కాలేజీలో.... అంబేద్కర్ జయంతి వేడుకలు



కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఏప్రిల్ 14: కుప్పం ఇంజినీరింగ్ కళాశాలలో భారత రాజ్యాంగ నిర్మాత డా.బాబా సాహెబ్ అంబేడ్కర్ 135వ జయంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రాంగణంలో ఆయన చిత్రపటా నికి బిసీఎన్ విద్యాసంస్థల చైర్మన్ బి.సి. నాగరాజు పుష్పాంజలి అర్పించి ఘనంగా నివాళులర్పించారు.ఆయన మాట్లాడాతూ అంబేడ్కర్ అందించిన రాజ్యాంగం భారత దేశ ప్రజాస్వామ్యానికి ఆదర్శంగా నిలుస్తుం దనిఅన్నారు. విద్యార్థులు ఆయన ఆదర్శా లను అనుసరించి సమాజ సేవలోభాగస్వా ములవాలని సూచించారు.ఈ కార్యక్రమం లో అధ్యాపకులు,విద్యార్థులు,ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి వేడుకలు



కుప్పం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 14: కుప్పం మండలం చెక్కునత్తం పంచాయతీ సచివాలయంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గారి 135వ జయంతి కార్యక్రమం లో రాష్ట్ర తెలుగు యువత కార్య నిర్వాహక కార్యదర్శి చెక్కునత్తం మణి, పార్టీ అధ్యక్షులు మునిరత్నం, మాదేశ్, సచివాలయం అధికారులు, మురళి, రవి తదితరులు పాల్గొన్నారు.

## కుప్పం మున్సిపాలిటీ కార్యాలయంలో... అంబేద్కర్ జయంతి వేడుకలు



కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 14: కుప్పం మున్సిపాలిటీ కార్యాలయంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పిం చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్, లీడర్ జిమ్ దాము మైనార్టీ అధ్యక్షుడు జాకీర్ కౌన్సిలర్లు సురేష్,వేలు,సోము,సెల్వ రాజ్,మరియు జనసేన కన్వీనర్ నరేష్ బిజెపి తులసినాథ్,మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు.

## కుప్పం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు




కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 14: కుప్పం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమ వారం ఉదయం అంబేద్కర్ జయంతి వేడు కలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్య క్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి చిదంబరం అధ్యక్షత వహించారు.ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి. ఆర్.అంబేద్కర్ భారతదేశ రాజ్యాంగ నిర్మా ణంలో కీలకపాత్ర వహించారని తెలియ జేశారు. కుల మతాలతో సంబంధం లేకుం డా రాజ్యాంగ ఫలాలు అందరికీ అందే విధంగా రాజ్యాంగ రచన చేశారనిఅన్నారు. వైస్ ప్రిన్సిపల్ వి నారాయణమూర్తి మాట్లా డుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నిస్వార్థా నికి మరియు మానవత్వానికి నిలువుటద్దం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ సి రాజ్యలక్ష్మి,అధ్యాపకులు ఎం శ్రీనివాసులు, జగదీష్, సి శ్రీనివాసులు, వెంకటాచలం, ఈశ్వర చారి,సోమశేఖర్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# గతంలో సేకరించిన 34 వేల ఎకరాల్లో....

ఎకరాల్లో అసలు ఏం అభివృద్ధి జరిగిందో చెప్పాలని షర్మిల డిమాండ్ చేశారు. "ఆలూ లేదు చూలు లేదు కొడుకు పేరు సోమలింగం అన్నట్లుంది ఏపీ సీఎం చంద్రబాబు తీరు. రాజధాని అమరావతి పేరుతో సేకరించిన 34 వేల ఎకరాల్లో అభివృద్ధికే దిక్కులేదు. పునరుజ్జీవనం పేరుతో ఇప్పుడు మరో 44 వేల ఎకరాలు అర్జెంటుగా అవసరం వచ్చిందట. అందులో అద్భుత ప్రపంచం కడతాడట. అరచేతిలో వైకుంఠం చూపించడం, AI పేరుతో గ్రాఫిక్స్ మాయ చేయడం, లేనిది ఉన్నట్లు నమ్మించడం ఒక్క బాబు గారికే తెలిసిన విద్య. రాజధాని విస్తరణ పేరుతో, విలువైన రైతుల భూములను మళ్ళీ తక్కువకే కాజేసి, తన అనుయాయులకు కట్టబెట్టి, రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయాలని చూసే కుట్ర తప్ప మరోటి కాదు. కూటమి ప్రభుత్వానికి భూ దోపిడీపై పెట్టే శ్రద్ధ... ప్రజా రాజధాని అమరావతి నిర్మాణంపై పెట్టడం లేదు. సేకరించిన భూముల్లో ముందు రాజధాని కట్టాలన్న చిత్తశుద్ధి అసలే లేదు. ముఖ్యమంత్రి చంద్రబాబును కాంగ్రెస్ పార్టీ పక్షాన సూటిగా ప్రశ్నిస్తున్నాం. రాజధాని విస్తరణకు భూములు సేకరించడం తప్పు కాదు. అఖండ అమరావతికి మోకాలడ్డడం మా ఉద్దేశం అంతకన్నా కాదు. కానీ సేకరించిన 34 వేల ఎకరాల్లో అసలు రాజధాని ఎక్కడ? కూలిపోయే స్థాయిలో ఉన్న తాత్కాలిక కట్టడాలు, ఎటు చూసినా పాడుబడిన భూములు... ఇదేనా ఆంధ్రుల ఆత్మగౌరవం? సింగపూర్ ను తలదన్నే ఆకాశ హర్మ్యాలు ఎక్కడ? రాజధానిని ముందు నిలబెట్టకుండా... ఒక రూపం అంటూ తీసుకురాకుండా... చిత్రాలతో విచిత్రాలు చేస్తూ... ఇప్పుడే 44 వేల ఎకరాలు అదనంగా గుంజుకోవడం అంటే మరో నాలుగు మండలాల రైతులను మోసం చేస్తున్నట్లు కాదా? ఫేజ్-1 లో సేకరించిన 34 వేల ఎకరాల్లో 2 వేల ఎకరాలు మిగలడం ఏంటి? సీడ్ క్యాపిటల్ కి పోను మిగిలిన 20 వేలకు పైగా ఎకరాలు, 15 వేల ఎకరాల ప్రభుత్వ భూమి ఎవరికిచ్చారు? ఏ సంస్థలకు కేటాయించారు? ఏ ప్రాతిపదికన భూములు ఇచ్చారు?... ఈ ప్రశ్నలకు చంద్రబాబు సమాధానం చెప్పాలి. 34 వేల ఎకరాలపై వెంటనే పూర్తి స్థాయి శ్వేతపత్రం విడుదల చేయాలి" అని షర్మిల డిమాండ్ చేశారు.

# ఏపీలో సుపరిపాలన...

వెల్లడించారు. సమాజంలో ఉన్నత స్థాయికి ఎదిగిన వారు పేదలను ఆదుకోవాలని చెప్పారు. అందుకే పీ4 కార్యక్రమం మొదలు పెట్టామని అన్నారు. విజన్ 2047 ద్వారా స్వర్ణాంధ్ర ప్రదేశ్ సాధన కోసం కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రపంచంలోని చాలా దేశాల్లో తెలుగు వారు ఉన్నారని అన్నారు. చాలా చోట్ల అత్యధిక సంపాదన తెలుగు వారిదేనని సీఎం చంద్రబాబు చెప్పారు. ప్రవాసాంధ్రులు రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని అన్నారు. మార్గదర్శి బంగారు కుటుంబంలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యంతో మన దేశంలో మౌలిక వసతులు చాలా వచ్చాయన్నారు. అందుకే ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యం ద్వారా పేదరిక నిర్మూలన కోసం పీ4 తెచ్చామని గుర్తుచేశారు. ప్రైవేటు భాగస్వామ్యంతో పేదల జీవితాలు మార్చడం కోసం పని చేస్తున్నామని అన్నారు. పొన్నెకల్లు గ్రామంలో ఇంకా 300 మందికి ఇంకా మరుగుదొడ్లు లేవని తెలిపారు. ఆరు నెలల్లో వారందరికి మరుగుదొడ్లను తమ ప్రభుత్వం నిర్మిస్తుందన్నారు. పొన్నెకల్లు గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు చేపడుతున్నామని అన్నారు. 24 ఇళ్లల్లో ఇంకా విద్యుత్ సౌకర్యం లేదని.. ఆ ఇళ్లల్లో వెంటనే సోలార్ విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేస్తామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

**అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేద్దాం: సీఎం చంద్రబాబు**

రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నివాళి అర్పించారు. ఎప్పుడూ అప్రమత్తులై, విద్యావంతులై ఆత్మగౌరవంతో, ఆత్మ విశ్వాసంతో ఉన్నప్పుడే ఆ జాతి బాగుపడుతుందని అంబేద్కర్ అన్నారని స్మరించుకున్నారు. ఆ మహాశయుని వాక్కు స్ఫూర్తిగా బడుగు వర్గాల ఆత్మగౌరవాన్ని నిలపడానికి, వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపడానికి అంకితభావంతో మనందరం కృషిచేద్దామని పిలుపునిచ్చారు. అంబేద్కర్ కలలుగన్న సమసమాజాన్ని సాధించుకుందామని ఉద్ఘాటించారు. భారత రాజ్యాంగ నిర్మాతగా, స్వతంత్ర భారత తొలి న్యాయశాఖ మంత్రిగా , స్వాతంత్రోద్యమ వీరుడిగా... ఆధునిక భారత సమాజ నిర్మాణానికి పునాదులు వేశారని గుర్తుచేసుకున్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆ మహానుభావుని దేశసేవను స్మరించుకుందామని తెలిపారు. దళిత అభ్యుదయానికి అందరం పునరంకితమవుదామని సీఎం చంద్రబాబు ఉద్ఘాటించారు.

# అంబేద్కర్ స్ఫూర్తితో గ్రంథాలయాలు...

సేవలను మంత్రి జూపల్లి స్మరించుకున్నారు. బోధించు, సమీకరించు, పోరాడు అనే సిద్ధాంతాన్ని పాటించాలని పిలుపునిచ్చారని గుర్తు చేశారు. అంబేద్కర్ అనేక గ్రంథాలను అధ్యయనం చేసి, అధ్యయనం నుంచే ఆచరణ మొదలవ్వాలని సూచించారన్నారు. ఎప్పుడూ అప్రమత్తులై, విద్యావంతులై ఆత్మగౌరవంతో, ఆత్మ విశ్వాసంతో ఉన్నప్పుడే ఆ జాతి బాగుపడుతుందని అంబేద్కర్ అన్నారని, అంబేద్కర్ కలలుగన్న సమసమాజాన్ని సాధించుకుందామని ఉద్ఘాటించారు. అంబేద్కర్ సూచించిన మార్గంలో నడవడమే ఆయనకు మనమిచ్చే ఘన నివాళి అని తెలిపారు. అంబేద్కర్‌ను స్ఫూర్తిగా తీసుకొని, గ్రంథాలయ అభివృద్ధికి కృషి చేస్తున్నానని చెప్పారు. రూ. 5 కోట్ల నియోజకవర్గ అభివృద్ధి నిధుల నుంచి రూ. 2 కోట్లను గ్రంథాలయాలు, క్రీడల అభివృద్ధికి కేటాయించనున్నట్లు ప్రకటించారు. ప్రతి గ్రామానికి లక్ష రూపాయల చొప్పున గ్రంథాలయాల అభివృద్ధికి మొత్తం రూ. కోటి, ప్రతి గ్రామానికి లక్ష రూపాయల క్రీడల అభివృద్ధికి రూ. 1 కోటి కేటాయించనున్నట్లు వెల్లడించారు. మహాత్మా గాంధీ, డా.బీఆర్ అంబేద్కర్, మహాత్మా జ్యోతిబా పూలే, సావిత్రి పూలే వంటి మహానుభావుల జీవిత చరిత్ర, వారి ఆశయాలు, సిద్ధాంతాలు వారు సాధించిన విజయాలను తెలిపే పుస్తకాలను గ్రంథాలయాలలో అందుబాటులో ఉంచనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమాలలో ప్రభుత్వ అధికారులు ప్రజాప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు దళిత సంఘాల నేతలు పాల్గొన్నారు.

## కుప్పం జనసేన సమన్వయకర్త డాక్టర్ నరేష్ ఆధ్వర్యంలో...

# ఘనంగా అంబేద్కర్ విగ్రహానికి నివాళులు






కుప్పం,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఏప్రిల్ 14: డా.బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా కుప్పం నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయంలో సమన్వయకర్త డాక్టర్ నరేష్ ఆధ్వర్యంలో పూజా కార్య క్రమం నిర్వహించడం జరిగింది. తర్వాత జనసేన పార్టీ తరపున పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద గల డాక్టర్ అంబేద్కర్ విగ్రహా నికి నాయకులు, జన సైనికులు, వీర మహి ళలతో కలిసి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వివక్షకు తావు లేకుండా ప్రతీ భారతీయుడికి సముచిత హక్కులు కల్పిం చేలా రాజ్యాంగాన్ని రచించిన మహనీయు లు అంబేద్కర్ అని కొనియాడారు. అదేవి ధంగా ఆంధ్రలో గత 5 సం." అంబేద్కర్ రచించిన రాజ్యాంగం కాకుండా నిరంకుశ దోరణిలో జగన్ పాలన సాగిందని, రాజ్యాం గానికి ఉన్న గొప్పతనం వల్లే అరాచకవైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దింపి, ప్రజా ప్రభుత్వం ఎం డి ఏకూటమి కి ప్రజలు పట్టం గట్టరాని తెలిపారు. నిజమైన అంబేద్కర్ స్ఫూర్తితో కూటమి ప్రభుత్వం ఆంధ్రలో పాలన సాగి స్తుందని తన మన బేధం లేకుండా ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో చట్టాలు అమలు చేస్తోందని తెలిపారు. కార్యక్రమం అనంతరం ఆర్టీసీ బస్టాండ్ కూడలిలో అంబేద్కర్ జయంతి పురస్కరించుకుని మజ్జిగ,చాక్లెట్ లు పం పిణీ చేశారు.ఈ కార్యక్రమంలో నాయకు లు పవన్ మహేష్,బాలాజీ,శివ శంకర్, ధన రాజ్,విజయ్ మునిరాజ్,సతీష్ దేవా,సామ, ప్రభు, రావణ్,సురేష్, పాండు ,సత్య తదితరులు పాల్గొన్నారు.

## నిప్పుతో ఆటలొద్దు.. అది మిమ్మల్ని...

# దహించి వేస్తుంది.. యూనస్‌కు హసీనా హెచ్చరిక

న్యూఢిల్లీ : బంగ్లాదేశ్‌లో మహమ్మద్ యూనస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వంపై ఆ దేశ మాజీ ప్రధాని షేక్ హసీనా తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. బంగ్లాదేశ్ ఘన చరిత్రను యూనస్ ప్రభుత్వం చెరిపేస్తోందని తీవ్ర ఆరోపణలు చేశారు. బంగ్లాలోని తన మద్దతుదారులను ఉద్దేశించి హసీనా వర్చువల్‌గా మాట్లాడారు. ఈ సందర్భంగా యూనస్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. యూనస్‌ను 'స్వార్థపరుడైన వడ్డీ వ్యాపారి'గా అభివర్ణించారు. విదేశీ శక్తులతో కలిసి దేశాన్ని నాశనం చేయాలనే కుట్ర చేశాడని ఆమె ఆరోపించారు. బంగ్లాదేశ్ స్వాతంత్ర్య ఉద్యమానికి సంబంధించిన అన్ని గుర్తులను చెరిపివేస్తున్నారని మండిపడ్డారు. స్వాతంత్ర్య సమరయోధులను అవమానిస్తున్నారన్నారు. వారికి గుర్తుగా అన్ని జిల్లాల్లో నిర్మించిన భవనాలను తగలబెడుతున్నారని ఆరోపించారు. 'నాటి అమరుల త్యాగాలను నేటి తరానికి చాటిచెప్పేందుకు జిల్లా కేంద్రాల్లో మా ప్రభుత్వం 'ముక్తి జోధా కాంప్లెక్స్'లను నిర్మించింది. అయితే, ప్రస్తుతం అధికారంలో ఉన్న తాత్కాలిక ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ యూనస్ మాత్రం ఆ జ్ఞాపకాలను తుడిచివేస్తున్నారు. అల్లరి మూకలను రెచ్చగొట్టి ముక్తి జోధా కాంప్లెక్స్‌లను నాశనం చేయిస్తున్నారు. అన్ని జిల్లాల్లో నిర్మించిన భవనాలను తగలబెడుతున్నారు. దీన్ని సమర్థించే ధైర్యం యూనస్‌కు ఉందా?' అని హసీనా వ్యాఖ్యానించారు. నిప్పుతో చెలగాటమాడితే అది మిమ్మల్ని దహించివేస్తుంది అంటూ యూనస్‌ను హెచ్చరించారు.



## ప్రజలు ఓడించినప్పటికీ జగన్‌కు...

ఆదివారం ఆయన పర్యటించారు. సీపీఐ జనసేవాదళ్ శిక్షణా తరగతుల శిబిరాన్ని సందర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ గత జగన్ ప్రభుత్వం అనాలోచిత నిర్ణయాలతో ఆర్థిక విధ్వంసం, వికృత చర్యలకు పాల్పడటంతో రాష్ట్రంలో లక్షలాదిగా నిర్మించిన గృహాలు నిరుపయోగంగా మారి వ్యాపారులు, వినియోగదారులు తీవ్రంగా నష్టపోయారన్నారు. విజయవాడ కనకదుర్గ వారధి నుంచి ఆచార్య నాగార్జున యూనివర్సిటీ వరకు నిర్మించిన బహుళ అంతస్తులు నిరుపయోగంగా మారాయని అన్నారు. సాగునీటి ప్రాజెక్టులను నిర్వీర్యం చేశారన్నారు. జగన్ విధ్వంసకర ఆర్థిక విధానాలతోనే చంద్రబాబును ప్రజలు గెలిపించారని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అభివృద్ధి దృక్పథం ఉన్న నాయకుడని, రాష్ట్ర అభివృద్ధికి పాటుపడే వ్యక్తి అని ఆయన కొనియాడారు. కానీ పీ4 పథకం కార్పొరేట్లకు మేలు చేస్తుందే కానీ పేదలకు ఎలాంటి ఉపయోగకరం కాదని తెలిపారు. రాష్ట్రాన్ని పూర్తిగా ప్రైవేటుపరం చేసే దిశగా ఉన్న పీ4 పాలసీని


## నేటి నుంచి రాష్ట్రంలో...

తీర్పు తర్వాత ఎస్సీ వర్గీకరణను అమలు చేసిన తొలి రాష్ట్రం తెలంగాణ అని ఆయన పేర్కొన్నారు. సచివాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణకు సంబంధించిన జీవోను విడుదల చేసి, మొదటి కాపీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అందజేసినట్లు వారు చెప్పారు. ఎస్సీ వర్గీకరణపై గతంలో అసెంబ్లీలో అన్ని పార్టీల వారు మాట్లాడారని, కానీ ఏ ఒక్క పార్టీ కూడా దీనిని ముందుకు తీసుకువెళ్లలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఈ ప్రక్రియను ప్రారంభించామని తెలిపారు. ఎస్సీ వర్గీకరణ ఈ రోజు నుంచి అమల్లోకి వస్తుందని దామోదర రాజనర్సింహ స్పష్టం చేశారు. దళితుల్లో సామాజిక, ఆర్థిక వ్యత్యాసాలు ఉండకూడదని ఆకాంక్షించారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన కేబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేసుకున్నట్లు ఆయన వెల్లడించారు. కొన్ని వేల విజ్ఞప్తులను స్వీకరించి వాటిని అధ్యయనం చేశామని అన్నారు. విద్య, ఉద్యోగాల్లో ఇకపై వచ్చే నోటిఫికేషన్లకు ఎస్సీ వర్గీకరణ అమలవుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ రోజు నుంచి భారీ స్థాయిలో ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వనున్నట్లు ఆయన ప్రకటించారు.

## ఇంగ్లండ్ టూర్‌కు...

ఇంగ్లండ్ టెస్ట్ సిరీస్‌కు ఎంపిక చేయాలని సూచించారు. ఐపీఎల్ 2024 సీజన్‌లో భాగంగా, ఢిల్లీ క్యాపిటల్స్ తరఫున 'ఇంపాక్ట్ ప్లేయర్'గా బరిలోకి దిగిన కరుణ్ నాయర్, ముంబై ఇండియన్స్ బౌలర్లకు చుక్కలు చూపించాడు. కేవలం 40 బంతుల్లో 8 ఫోర్లు, 4 సిక్సర్లతో 89 పరుగులు చేసి చివరి వరకు పోరాడాడు. మూడేళ్ల తర్వాత ఐపీఎల్‌లో ఆడిన తొలి మ్యాచ్‌లోనే, అలాగే 2018 తర్వాత తొలి అర్ధ శతకం నమోదు చేసి తనలోని పోరాట పటిమను మరోసారి నిరూపించుకున్నాడు. జట్టు ఓడినప్పటికీ, నాయర్ ఇన్నింగ్స్ హైలైట్‌గా నిలిచింది. ఈ ప్రదర్శనపై స్టార్ స్పోర్ట్స్ చర్చా కార్యక్రమంలో అంబటి రాయుడు స్పందించాడు. కరుణ్ నాయర్ కష్టాన్ని, పట్టుదలను కొనియాడాడు. "కరుణ్ నాయర్ చాలా కాలంగా కష్టపడుతున్నాడు. ఎన్నో ఎత్తుపల్లాలు చూశాడు. ఇలాంటి ఇన్నింగ్స్ ఆడటం అతని ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుంది. భారత దేశవాళీ క్రికెట్ వ్యవస్థ బలంగా ఉండటం వల్లే ఆటగాళ్లు ఇలా పునరాగమనం చేయగలుగుతున్నారు. అతను తిరిగి భారత జట్టుకు ఆడాలని బలంగా నమ్ముతున్నాడు. నా అభిప్రాయం ప్రకారం, అతను ఇంగ్లండ్‌తో జరగబోయే టెస్ట్ సిరీస్‌కు ఎంపిక కావడానికి అర్హుడు. అతనికి అవకాశం ఇవ్వాలి" అని రాయుడు అభిప్రాయపడ్డాడు. జూన్ నుంచి ఇంగ్లండ్‌తో టీమిండియా ఐదు టెస్టుల సిరీస్ ఆడనున్న నేపథ్యంలో రాయుడు వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. గతంలో జాతీయ జట్టులో చోటు కోల్పోయిన తర్వాత, కరుణ్ నాయర్ దేశవాళీ క్రికెట్‌లో నిలకడగా రాణిస్తూనే ఉన్నాడు. 2022లో "ప్రియమైన క్రికెట్.. దయచేసి నాకు మరో అవకాశం ఇవ్వు" అంటూ అతను చేసిన ట్వీట్, అతని తాజా ఇన్నింగ్స్ తర్వాత సోషల్ మీడియాలో వైరల్ అయింది. అతని పోరాటానికి, అంకితభావానికి ఈ ప్రదర్శన నిదర్శనమని పలువురు విశ్లేషకులు పేర్కొంటున్నారు. 2024-25 దేశవాళీ సీజన్ లో కరుణ్ నాయర్ విధ్వం సం చూస్తే అతడు ఎంత సూపర్ ఫామ్ లో ఉన్నాడో అర్థమవుతోంది. విజ య్ హజారే ట్రోఫీలో నమ్మశక్యం కాని రీతిలో 389.50 సగటుతో 779 పరుగులు చేశాడు. ఈ టోర్నీలో వరుసగా నాలుగు సెంచరీలు చేసిన కరుణ్ నాయర్ తన పరుగుల దాహాన్ని చాటుకున్నాడు. ఇక విదర్భ జట్టు రంజీ టైటిల్ సాధించడంలోనూ కరుణ్ నాయర్ కీలక పాత్ర పోషించాడు. 2024-25 రంజీ ట్రోఫీలో 863 పరుగులు చేశాడు. అటు, సయ్యద్ ముస్తాక్ అలీ టీ20 టోర్నీలో 170కి పైగా స్ట్రయిక్ రేట్ తో 255 రన్స్ చేశాడు.

## కాంగ్రెస్ ప్రజలను...



అంధకారంలోకి నెట్టేశారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ఇప్పటికీ అవే పరిస్థితులు ఉన్నాయని మండిపడ్డారు. రాజకీయాలు అనేవి తమకు అధికారం కోసం కాదని.. ప్రజలకు సేవ చేయడానికి ఒక మాధ్యమం మాత్రమేనని పేర్కొన్నారు. అదే కాంగ్రెస్ ప్రభుత్వానికి అలా కాదని అన్నారు. ఒకసారి కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలను గమనిస్తే ఆ విషయం స్పష్టమవుతుందని చెప్పారు. కాంగ్రెస్ ప్రజలను మోసం చేస్తుందని ప్రధాని మోదీ ఆరోపించారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న హిమాచల్ ప్రదేశ్‌లో ఇప్పటికే అన్ని పనులు నిలిచిపోయాయని తెలిపారు. కర్ణాటకలో అయితే ప్రతిదీ ఖరీదైనదిగా మారిపోయిందని అన్నారు. అవినీతిలో కర్ణాటకను దేశంలోనే నంబర్‌వన్‌గా మార్చారని ఆరోపించారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి సన్నిహితులే స్వయంగా చెబుతున్నారని తెలిపారు. ఇక గ్యారంటీలో పేరుతో తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేసిందని ప్రధాని మోదీ విమర్శించారు. హామీల అమలును వదిలేసి, అడవులపై బుల్డోజర్లను నడిపించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం బిజీగా ఉందని మండిపడ్డారు. ప్రకృతిని ధ్వంసం చేసి వన్యప్రాణులను చంపుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. మేం పర్యావరణాన్ని కాపాడుతుంటే, వాళ్లు అటవీ సంపదను సర్వనాశనం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

- టీడీపీ నేతలతో కలసి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే
- భవిష్యత్ తరాలు అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపు



**పలమనేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 14:** పలమనేరులో అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో జరిగిన జయంతి వేడుకలలో పలమనేరు శాసనసభ్యులు అమర్నాథ్ రెడ్డి పాల్గొన్నారు. పట్టణంలోని పద్మశ్రీ సర్కిల్ నందుగల అంబేద్కర్ విగ్రహానికి పూజలు చేసి నివాళులర్పించారు. భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధనకు భవిష్యత్ తరాలు కృషి చేయాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు నాగరాజు, టిడిపి నాయకులు కుట్టి,గిరిబాబు, శ్రీధర్, మదన్,ఖాజా, చిన్ని,కిరణ్, సుబ్బు లతో గంగవరం మండల పార్టీ అధ్యక్షులు సోమశేఖర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి ప్రతాపరెడ్డి తదితరులు ఉన్నారు.

### వీ కోటలో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి...

## 143 జయంతి ఉత్సవాలు



**వీకోట,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఏప్రిల్ 14:** వీకోట మండలం వీకోట అంబేద్కర్ సర్కి ల్లో గల భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 143వ జన్మది నోత్సవాన్ని పురస్కరించుకొని మండలం లోని దళితులు దళిత నాయకులు మేధా వులు ఉద్యోగస్తులు మరియు అన్ని పార్టీల నాయకులు అంబేద్కర్ సర్కిల్ వద్దకు చేరు కొని అంబేద్కర్ గారి జన్మదినోత్సవాన్ని సమరించు కుంటూ ఆయన ప్రజల కోసం భారత దేశ కోసం చేసిన త్యాగాలను స్మరిం చుకుంటూ పూలమాలలు ఘనంగా సమర్పించి, అంబేద్కర్ గారికి నివాళులర్పించి నారు. అనంతరం నిర్వహించిన సభలో దళిత నాయకులు దళిత మేధావులు అంబేద్కర్ అభిమానులు అంబేద్కర్ గారి గురించి ప్రసంగించినారు,అనంతరం అన్న దానం నిర్వహించి నారు. అంబేద్కర్ గారి జన్మదినోత్స వాన్ని పురస్కరించుకొని సాయంత్రం 6 గంటలకు ఆయన చిత్ర పటంతో అంబేద్కర్ సర్కిల్ నుండి అంబే ద్కర్ నగర్ వరకు డప్పుల వాయిద్యం మధ్యలో ఊరేగింపు నిర్వహించినారు.

### ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్గా...

## పిఎంఆర్ ధీరజ్ నియామకం



**వీకోట,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఏప్రిల్ 14:** వీకోట మండలం, వీకోట పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రికి వీకోట మేజర్ గ్రామ పంచాయతీ కి చేరిన చౌడేపల్లి గ్రామానికి చెందిన దివంగత పిఎం రామమూర్తి తన యుడు పి ఎం ఆర్ కళ్యాణ మండపం అధి నేత పిఎం ధీరజ్ ఆసుపత్రి కమిటీ డైరెక్టర్గా ఏకగ్రీవంగా నియామకం కావడం పట్ల వీకోట పంచాయతీ ప్రజలు, కూటమి ప్రభుత్వంనాయకులు ధీరజ్ కు శుభాకాం క్షలు తెలియజేసినారు. ఈ సందర్భంగా ధీరజ్ మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి తాను ఎల్లవేళలా అందుబాటులో ఉండి అభివృద్ధి పథంలో నడిపించి పేదలకు సకాలంలో వైద్యం అందే విధంగా డాక్టర్లను అందుబాటులో ఉంచి పేదలసేవే పరమావధిగా భావించి ఆసుపత్రిలోని సౌకర్యాలను దినదిన అభి వృద్ధికి ముందుండి సహాయ సహకారాలు అందిస్తానని,ప్రభుత్వపరంగా మనప్రభుత్వ ఆసుపత్రికి అవసరమైనటువంటి సదుపా యాలను పలమనేరు శాసనసభ్యులు ఎన్. అమర్నాథ్ రెడ్డి సహకారంతో అందుబాటు లోనికి తీసుకువస్తామని సభాముఖంగా తెలియజేసినారు.

### గంగమ్మ గుడి చైర్మన్‌గా...

## శ్రీధర్ నియామకం



**పలమనేరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఏప్రిల్ 14:** పలమనేరు శ్రీతిరుపతి గంగమ్మ ఆలయ ఉత్సవ కమిటీని పలమనేరు శాసన సభ్యులు అమరనాథ రెడ్డి సోమవారం ప్రకటించారు. గంగమ్మ ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ గా గంటావూరుకు చెందిన శ్రీధర్ ను, వైస్ చైర్మన్ గా శ్యామలమ్మ చిన్నీ లను ఆయన ప్రకటించారు. గత కొద్ది రోజులుగా పట్టణానికి చెందిన శ్రీధర్, కోటేశ్వర్ లు చైర్మన్ పదవిని ఆశించారు. అయితే స్థానిక కూటమి నేతల అభిప్రాయ సేకరణ అనంతరం శ్రీధర్ ను చైర్మన్ గా ప్రకటించారు. ఇక డైరెక్టర్ లుగా విజయశేఖర్, ఐశ్వర్య లోకేష్, రోహిణి మురళీ, నాగరాణి ఆదెప్ప,ఈశ్వర్ ప్రసాద్, జనసేన కు చెందిన రాజేష్, బీజేపీకి చెందిన ఆనంద తీర్ధ రావ్ లు నియమితులయ్యారు. ఈ సందర్భంగా నూతన కమిటీ ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలియజేసే సన్మానించారు. మరోవైపు కూటమి నాయకులు నూతన కమిటీ సభ్యులను సన్మానించి అభినందనలు తెలియజేశారు. తమపై పెట్టుకున్న నమ్మకాన్ని ఏమాత్రం వమ్ము చేయకుండా ప్రజలందరి సహకారంతో గంగమ్మ జాతరను వైభవంగా నిర్వహిస్తామని చైర్మన్ శ్రీధర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో నాయకులు బ్రహ్మయ్య, కుట్టి, గిరిబాబు, నాగరాజు,ఖాజా, మదన్, కిరణ్, మరియు జనసేన నాయకులు హరీష్, అరుణ్, చైతు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ



**శ్రీకాళహస్తి,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 14:** శ్రీకాళహస్తి పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్.అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి పంపిణీ చేశారు. మొత్తం 46 మందికి రూ.52,72,669లను చెక్కుల రూపంలో అందించారు. వైద్య ఖర్చులకు సంబంధించి సీఎం సహాయ నిధి ద్వారా చెక్కుల అందుకున్న లబ్దిదారులు ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా రంజక పాలన అందించడమే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లక్ష్యమని పేర్కొన్నారు. ఆయన సారధ్యంలో తామంతా ప్రజా సంక్షేమానికి, అభివృద్ధికి కృషి చేస్తూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలిపారు.



### స్కౌట్స్ ఆధ్వర్యంలో బీఆర్ అంబేద్కర్...

## జయంతి వేడుకలు



**శ్రీకాళహస్తి,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఏప్రిల్ 14:** శ్రీకాళహస్తి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు శ్రీకాళహస్తి భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక ఆర్టీసీ బస్టాండ్ కూడలి వద్ద నున్న అంబేద్కర్ విగ్రహానికి జిల్లా కార్యాలయ కమీషనర్ టి. రమేష్ బాబు పూలమాల వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల కోసం అహర్నిశలు కృషి చేశారని, ఆయన్ను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్కౌట్స్ యూత్ చైర్మన్ ఎస్ కె. అజారుద్దీన్, స్కౌట్ మాస్టర్ సుబ్రహ్మణ్యం, స్కౌట్స్ విద్యార్థులు పాల్గొన్నారు.

### ప్రపంచ మేధావి...

# రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్





**పీలేరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 14:** అన్నమయ్య జిల్లా పీలేరు అంబేద్కర్ 134వ జయంతి కార్యక్రమాన్ని మాల మహానాడు నాయకుల ఆధ్వర్యంలో పట్టణంలో స్థానిక అంబేద్కర్ గారి విగ్రహానికి వైద్య %ఆ% ఆరోగ్యశాఖ ఉద్యోగ సంఘం చిత్తూరు జిల్లా అధ్యక్షులు అరి పెంట లక్ష్మీ నారాయణ పూలమాలలు వేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా మాలమహా నాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరణ్ కుమార్ మాట్లాడుతూ రాజ్యాంగ మౌలిక లక్ష్యాలు ప్రజాస్వామ్యం సామాజిక న్యాయం లౌకికత్వం సమైక్య స్ఫూర్తి మూలా లను కాపాడుకోవాలి, అంబేద్కర్ అంటే రాజ్యాంగం రచించాడని లేదా రిజ ర్వేషన్ ఇచ్చాడని పరిమిత అవగాహనతో మాత్ర మే రాజ్యాంగ అధ్యయ కోసం ఆయన కన్న కలలు రాజ్యాంగం ఆర్టికల్ 14 నుండి 19 హక్కులు ఉండాలన త్యాగనిరతి అంట రాని కులం అస్పృశ్యతలో పెరిగిన అంబే ద్కర్ వంటి వారు ప్రపంచ జ్ఞానవంతుల జాబితాలో మొదటి స్థానం సంపాదించడం, కార్యక్రమంలో మాలమహానాడు జిల్లా ఉపాధ్యక్షులు జెట్టి మల్లికార్జున, రాయల సీమ జిల్లాల కార్యదర్శి నగరిమడుగు సుభాష్,మండల యువత అధ్యక్షులు జెట్టి దుర్గా ప్రసాద్, మండల కార్యవర్గ సభ్యులు అర్పింటి రెడ్డెప్ప, నీలా మనోజ్,తుమ్మల రవిచంద్ర,చిరంజీవి, తుమ్మల రవి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

### బీఆర్ అంబేద్కర్ 135వ...

# జయంతి సందర్భంగా ఘన నివాళులు

- రాజ్యాంగ సృష్టికర్త అంబేద్కర్ బాటలో నడుద్దాం ఎమ్మెల్యే బొజ్జల సుధీర్, కోలా ఆనంద్





**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 14:** శ్రీకాళహస్తి పట్టణంలో ఆర్టీసీ బస్టాండ్ కూడలిలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి కోలాహలంగా ఎన్డీయే కూటమి అధినేతలు స్థానిక శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి , బీజేపీ రాష్ట్ర కార్యదర్శి అసెంబ్లీ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్ నేతృత్వంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులుతో కలసి ఆయనకు ఘనంగా పుష్పాంజలి ఘటించారు. ఈ ఏడాది 135వ జయంతి సందర్భంగా ఆ మహానుభావుడి సేవలను స్మరించుకునేందుకు, ఘన నివాళులు అర్పించేందుకు యావత్ భారతదేశం ఎన్డీయే కూటమి అధినేతలు మరియు ప్రజలు సిద్ధమయ్యారని సుధీర్ రెడ్డి బీజేపీ నేత కోలా ఆనంద్ వ్యాఖ్యనించారు . ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. దేశానికి అపురూపమైన రాజ్యాంగాన్ని అందించిన ఘనత అంబేద్కర్ కే దక్కుతుందన్నారు. ఈ సందర్భంగా ఇరువురు నేతలు కలసి మాట్లాడుతూ డాక్టరు బీ.ఆర్. అంబేద్కర్ ను భారత రాజ్యాంగ పితామహుడని భారత రాజ్యాంగ నిర్మాణంలో ప్రముఖపాత్ర నిర్వహించారని, ఆయన అందించిన రాజ్యాంగ అంశాలతో అణగారిన వర్గాల అభ్యుదయ ప్రయత్నాలు భాగమే భారతదేశాన్ని 2047కి ప్రపంచంలో అత్యంత శక్తవంతమైన దేశంగా అవతరించే దిశగా ఎన్డీయే కూటమి ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని తెలిపారు. ఆయన భారతీయ రాజకీయవేత్త, సంఘ సంస్కర్త అయిన బి. ఆర్. అంబేద్కర్ జ్ఞాపకార్థంగా, ఆయన జన్మదినం అయిన ఏప్రిల్ 14న అంబేద్కర్ జయంతి జరుపుకుంటున్నామని సందర్భంగా బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి , బీజేపీ నేత కోలా ఆనంద్ తెలిపారు. నేటి యుత కూడా అంబేద్కర్ ఆశయాలను ప్రతిఒక్కరూ ఆచరణలో పెట్టాలని, ఆయన కన్న కలలు కొనసాగించాలనే ఉద్దేశ్యంతోనే యావత్ భారత దేశంలో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా జయంతి వేడుకలు జరుగుతున్నయాని ఉద్ఘాటించారు. అందరూ ఆయన అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే శ్రీ బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి, గారుతో పాటు బీజేపీ రాష్ట్ర కార్యదర్శి అసెంబ్లీ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రంగినేని చెంచయ్య నాయుడు, బిజెపి జిల్లా కార్యదర్శి అసెంబ్లీ పార్టీ కో - కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, పట్టణ టీడీపీ అధ్యక్షుడు విజయ కుమార్ నాయుడు, మిన్నల రవి రెడ్డి, పేట బాలాజీ, మునిరాజ నాయుడు, ఎస్వీ రమణ, కంఠం రమేష్, గరికపాటి రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబ సభ్యుల్ని పరామర్శించిన నల్లారి

**పీలేరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 14:** అన్నమయ్య జిల్లా పీలేరు మండలం అగ్రహారం పంచాయతీ ఎనుముల వారి పల్లెకు చెందిన తెలుగుదేశంపార్టీ నాయకులు, మాజీ వైస్ సర్పంచ్ వై జనార్ధన్ రెడ్డి ఇటీవల ద్విచక్ర వాహనం అదుపుతప్పి ప్రమాదం జరిగి కాలుకు గాయం కావడంతో, సమాచారం తెలుసు కున్న తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ శాసనస భ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి, సోమ వారం ఉదయం ఏనుములవారి పల్లెకు చేరుకుని జనార్ధన్ రెడ్డిని పరామర్శించా రు.అనంతరం ఆయన ఆరోగ్యం, క్షేమాల గురించి అడిగి తెలుసు కొని,గాయాలు మానేంత వరకు అన్ని జాగ్రత్తలు తీసుకో వాలని సూచించారు.అదే క్రమంలో ఎర్ర గుంట పల్లి గ్రామం బసిరెడ్డి గారి పల్లి లో వెంకటరమణారెడ్డిని, అదే గ్రామంముదు పులు వేములపల్లిలో చంద్రా రెడ్డి కుమారు డు ఆర్టీసీ డ్రైవర్ భక్తవత్సల రెడ్డి ద్విచక్ర వాహనం లో ప్రమాదం జరిగి కోమాలోకి వెళ్లడంతో ఆయన ఇంటి వద్దకు వెళ్లి ఆయ నకు ఆయన కుటుంబ సభ్యులకు పరామర్శించారు.అందులో భాగంగానే అదే గ్రామం మారం రెడ్డి గారి పల్లె తెలుగు దేశం పార్టీ సానుభూతి పరుడు గోవర్ధన్ రెడ్డి తండ్రి జయరామిరెడ్డి మరణించడంతో గోవర్ధన్ రెడ్డి ఇంటికి వెళ్లి ఆయనను పరామర్శిం చారు.రాజీవ్ నగర్ కాలనీలో మజీద్ ఏ ఆయేషా ముత్తు వల్లి రియాజుల్లా మర ణించడంతో వారి కుటుంబ సభ్యుల్ని సానుభూతి ప్రకటించారు.సహజ మరణం చెందిన వారి కుటుంబాలకు అధిష్టానం దృష్టికి తీసుకువెళ్లి పార్టీ తరఫున సహాయ సహకారాలు అందిస్తామని శాసనసభ్య లు కిషోర్ కుమార్ రెడ్డి అన్నారు.ఈ కార్య క్రమంలో కూటమి పార్టీ శ్రేణులు, నాయకు లు, కార్యకర్తలు, నల్లారి అభిమానులు ఆయనతోపాటు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



### అట్టహాసంగా కొనసాగిన మండల టిడిపి...

## సర్వసభ్య సమావేశం



**వీకోట,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఏప్రిల్ 14:** పలమనేరు నియోజకవర్గం వి.కోట పిఎంఆర్ కళ్యాణ మండపంలో సోమ వారం రోజు జరిగిన మండల తెలుగుదేశం పార్టీ సర్వసభ్య సమావేశం అట్టహాసంగా, ఉత్సాహముగా ప్రారంభమైనది. ఈ కార్య క్రమానికి రాష్ట్ర మాజీ మంత్రివర్యులు పలమనేరు శాసనసభ్యులు ఎన్. అమర్నాథ్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అంచలంచలుగా నెరవేరుస్తూ ముందుకు సాగుతున్నామని మరియు కుటుంబ సాధి కార ఎంపికలు త్వరగా చేపట్టాలని అభి వృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు దగ్గరగా చేర్చడంలో నాయకులు ముందుం డాలని సూచించారు. ప్రజలు మనకూటమి ప్రభుత్వాన్నినమ్మి మనకు అధికారమిచ్చిం దానికి మనము ఉత్సాహంగా రెట్టింపుగా పనిచేసే ప్రజలకు చేరువగా ఉండాలని, తెదేపా కుటుంబ సభ్యులకు అన్నివేల మండల నాయకులు అందుబాటులో ఉండాలని తెలియజేసినారు. ఈ కార్య క్రమంలో మండల సీనియర్ నాయకులు రామచంద్ర నాయుడు,మండల టిడిపి అధ్యక్షుడు రంగనాథ్,రాంబాబు ఈశ్వర్ చౌడప్ప నాగభూషణం ధీరజ్ శబరి మహిళా అధ్యక్షులు శివకుమారి తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి అద్దాల పంపిణీ

### : ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి





**శ్రీకాళహస్తి,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఏప్రిల్ 14:** శ్రీకాళహస్తి పట్టణంలోని సుఖ బ్రహ్మాశ్రమం 75వ ఆశ్రమ వార్షికోత్సవంలో కార్యక్రమం లో సుఖ బ్రహ్మ పీఠాధిపతి విద్యా స్వరూపానందగిరి స్వామి వారి అధ్యక్షతన కార్య క్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి విచ్చేశారు.విద్యా ప్రకా శానందగిరి స్వాములు వారి 27వ పుణ్యా రాధన 11వ జన్మదినోత్సవం సందర్భంగా కంటి ఆసుపత్రి వార్షికోత్సవంలో భాగంగా నాలుగవ రోజు ఆపరేషన్ చేసుకున్న వారికి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి చేతుల మీదుగా కంటిఅద్దాలను కొద్దిమంది కి అందజేశారు. ఆపరేషన్ 40 రోజులైన వారికి ఉచిత కంటి అద్దాలను 15 మందికి అందజేశారు. భక్తకన్నప్ప కంటే ఆసుపత్రి ట్రస్ట్ కోశాధికారి బాల సుబ్రహ్మణ్యం చేతు ల మీదుగా అద్దాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో కంటిఆసుపత్రి డాక్టర్ల అరుణ కుమార్,వెంకటరత్నం, డాక్టర్ లక్ష్మీనారాయణ, సిబ్బందికి, జై భారత్ హాస్పిటల్ డాక్టర్ల గురు ప్రసాద్ గుర్రం సుధాకర్ లను ఘనంగా సన్మానించారు.



### ఘనంగా సిఎన్ఆర్ ఆర్ట్స్ అండ్...

## సైన్స్ కాలేజీ వార్షికోత్సవం



**పీలేరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఏప్రిల్ 14:** అన్నమయ్య జిల్లా పీలేరు సిఎన్ఆర్ సైన్స్ అండ్ ఆర్ట్స్కాలేజీ 22వవార్షి కోత్సవ దినో త్సవాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ప్రీమియర్ అకాడమీ గుంటూరు వారు శ్రీ సుబ్రహ్మణ్యం కాంపిటీ టివ్ ట్రైనర్ హాజరయ్యారు. గత నాలుగు నెలలుగా సిఎన్ఆర్ కాలేజీలో కాంపిటీటివ్ స్కిల్స్ ట్రైన్ చేశారు.ఈ సందర్భంలో ట్రైనింగ్ పూర్తి చేసుకున్న విద్యార్థులకు సర్టిఫికెట్లను ప్రధానం చేశారు.వారు మాట్లా డుతూ నేర్చుకున్నటువంటి కాంపిటీటివ్ సబ్జెక్టుని ప్రాక్టీస్ చేస్తూ ఉండడం ద్వారా ప్రభుత్వ ఉద్యోగాలకు ఎప్పటికప్పుడు సన్నద్ధంగా ఉంటారని తెలిపారు మరొక ముఖ్యఅతిథి మోహన్ నాయుడు బిర్లా సాఫ్ట్ కంపెనీ బెంగళూరు నుండి షాప్ లో టీం లీడర్ గా వర్క్ చేస్తున్నటువంటి సాఫ్ట్వేర్ ట్రైనర్ హాజరయ్యారు. వారు మాట్లాడుతూ సాఫ్ట్వేర్ ఇండస్ట్రీలో మంచి జీతంతో ఉద్యోగం పొందాలంటే నైపుణ్యం తో కూడినటువంటి ప్రస్తుత షాప్ కోర్స్ ని అందుపుచ్చుకుని సర్టిఫికెట్ పూర్తి చేయగ లిగితే మంచి కంపెనీలలో అవకాశాలు దొరుకుతాయి అని తెలిపారు.ఈ కార్యక్ర మంలో అధ్యాపకులు చంద్రశేఖర్ బోధేశ రాధాకృష్ణ నరసింహులు అజిత కరుణ షభనం కిరణ్ అశోక్ జనార్దన్ రెడ్డి మొదలగువారు పాల్గొన్నారు.

### శ్రీ శ్రీఅర్ధనారీశ్వర స్వామి వారికి...

## ప్రత్యేక పూజలు



**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 14:** శ్రీకాళహస్తి శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం అనుబంధ దేవాలయమైన ఈ ఇస్లాపురం లో వెలసిన శ్రీశ్రీశ్రీ అర్ధనారీశ్వర స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు అలంకరణలు నిర్వహించారు. స్వామి యి వారిని భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకుని ముక్కులు చెల్లించుకున్నారు. అనంతరం దేవస్థానం వారు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం పూజారి, సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

వరదయ్యపాలెం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 14: భారతీయ జనతా పార్టీ తిరుపతి జిల్లా సత్య వేడు నియోజకవర్గం వరదయ్య పాలెం మండల పులివెల్లంలో అధ్యక్షుడు, దిలీప్ రాయల్, మండల ఉపాధ్యక్షుడు, బిగువు నాగేశ్వరావు,అన్వేష్,ముని బాబు. జనసేన జిల్లా సంయుక్త కార్యదర్శి తడ శ్రీనివాసులు,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్ర హాన్ని దీపా అలంకరణలతో ఘనంగా నివా ళులర్పించారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు దిలీప్ రాయల్ మాట్లాడుతూ, భారతీయ జనతాపార్టీ, అంబేద్కర్ జయం తిని ఒక్కరోజు ముందు నుంచి ఏప్రిల్ 14 వరకు, అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహిస్తుందని తెలిపారు, మిఠాయిలు పంచిపెట్టి, అనంతరం అంబేద్కర్ గారు భారత రాజ్యాంగంలో రాసిన రాజ్యాంగం గురించి వివరించారుభారత సంవిధానము ప్రస్తావ : భారతదేశ ప్రజలమగు మేము, భారత దేశమును సార్వభౌమ్య సామ్య వాద లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్య ముగ నెలకొల్పుటకు ఇందలి పౌరులెల్లర కు సామాజిక,ఆర్థిక,రాజకీయ, న్యాయము ను,భావము,భావప్రకటన,విశ్వాసము,ధర్మ ము, ఆరాధన - వీటి స్వాతంత్ర్యమును, అంతస్తులోను, అవకాశములోను సమాన త్వమును, చేకూర్చుటకుబీ మరియు వారం దరిలో వ్యక్తి గౌరమును, జాత్యైక్యతను,



అఖండతను తప్పక ఒనగూరు సౌభ్రాతృ త్వమును పెంపొందించుటకు: సత్యనిష్టా పూర్వకముగ తీర్మానించుకొని,ఈ 1949వ సంవత్సరము నవంబరు ఇరువదియారవ దినమున మా సంవిధాన సభయందు ఇందుమూలముగ, ఈ సంవిధామును అంగీకరించి, అధిశాసనము చేసే మాకు మేము ఇచ్చుకొన్నవారమైతిమి..

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు



వెదురుకుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 14: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సంద ర్భంగా బిజెపి శ్రేణులు వెదురుకుప్పం మండలం ఆలమడుగు పంచాయతీ, ఆల మడుగు హెచ్ డబ్ల్యు నందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని ఘనంగా జరుపు కోవడం జరిగింది, ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి పాములు శేషాద్రి కుమార్ బిజెపి మండల మాజీ అధ్యక్షులు విశ్వనాథరెడ్డి, భాస్కర్ కిట్టు, సాయి కార్యకర్తలు పాల్గొన్నారు.

## మన భారత రాజ్యాంగ నిర్మాత అభినవ .....

## డాక్టర్ బి.ఆర్ అంబేత్కర్ జయంతి వేడుకలు



వెదురుకుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 14: వెదురుకుప్పం మన భారత రాజ్యాంగ నిర్మాత అభినవ డాక్టర్ బి.ఆర్ అంబేత్కర్ జయంతి సందర్భంగా వెదురు కుప్పం మండలం,చవట గుంట సర్కిల్ వద్ద ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనం గా నివాళి అర్పించిన వెదురు కుప్పం కూటమి నాయకులు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల పార్టీ అధ్యక్షులు కె.లోకనాద రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి నరసింహ యాదవ్, టిడిపి రాష్ట్ర సాంస్కృతిక విభాగ ప్రధాన కార్యదర్శి ఎన్ ముని చంద్రా రెడ్డి, క్లస్టర్ ఇంచార్జి మోహన్ మురళి,ఎస్.సి.సెల్ అధ్యక్షులు వర ప్రసాద్, నాయకులు ధర్మా రెడ్డి,నాయకులు రాజశేఖర్ వర్మ, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ బి.రమణా రెడ్డి, నాయకులు వెంకటాద్రి నాయుడు, కుమార్, రజనీ, టి.ఎన్.టి.యు.సి అధ్యక్షులు గాలి బాబు నాయుడు ,సుధాకర్ రెడ్డి, మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

## సర్పంచ్ బండి శశి ఆనంద రెడ్డి సెక్రటరీ కె ధనలక్ష్మి ఆధ్వర్యంలో.....

## అంబేద్కర్ జయంతి వేడుకలు



వెదురుకుప్పం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 14: చిత్తూరు జిల్లా వెదురుకుప్పం మండలం పెరుమాళ్ళపల్లి పంచాయతీలో సోమవారం రోజు అంబేద్కర్ జయంతి సందర్భంగా స్థానిక సర్పంచ్ బండి శశి ఆనంద రెడ్డి సెక్రటరీ కె ధనలక్ష్మి ఆధ్వర్యంలో నివాళులర్పించడం జరిగినది మరియు గ్రామ సభ జరిగినది ఈ గ్రామ సభలో వార్డు మెంబర్లు కే బుజ్జమ్మ బి మోహన్ బిగిరి సి గోపాల్ ఉప సర్పంచ్ బోడి రెడ్డి పద్మనాభరెడ్డి స్థానిక ప్రజా ప్రతినిధులు సచివాలయ సిబ్బంది పంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్...

### సీఐ హనుమంతప్ప ఎస్సై సుమన్ ప్రెస్ క్లబ్ లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

ఎస్ఆర్ పురం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 14: ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ప్రభుత్వ విప్ సీఐ హనుమంతప్ప ఎస్సై సుమన్ అన్నారు సోమవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ ప్రెస్ క్లబ్ లో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.. ఈ సందర్భంగా సి ఐ ఎస్సైమాట్లాడుతూ .. ఆశయాలను ఆచరణలో పెడితే మనిషి మహనీయుడు అవుతాడు ఆ మహనీయుడే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అంబేద్కర్ సేవలను కొనియాడారు ప్రపంచ దేశాలు డాక్టర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని అమలుపరుస్తున్నారని ఈ కార్యక్రమంలో గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు తిరుమల, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జయప్రకాష్ జిల్లా కార్యవర్గ సభ్యుడు వెంకటేష్ ట్రెజరర్ నరేష్ ఈసీ మెంబర్ సతీష్ బాలాజీ చంద్ర తదితరులు పాల్గొన్నారు.




# లోక ఫౌండేషన్ ఆధ్వర్యంలో అభివృద్ధి కార్యక్రమాలు

## సమస్య ఏదైనా మేము ఉన్నాము అంటున్నా లోక ఫౌండేషన్





బుచ్చినాయుడు కండ్రిగ, చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఏప్రిల్ 14: బుచ్చినాయుడు కండ్రిగ మండలం తలారి వెట్టు, కల్లివెట్టు పంచాయతీ గ్రామంలో లోక ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఆనంద్ గిరి ఆచార్యజీ ఆధ్వర్యంలో గ్రామంలోని అనేక అభివృద్ధి పనులు కొనసాగుతున్నా యి. గ్రామంలోని మూడు రోజులుగా అభి వృద్ధి పనులు కొనసాగుతున్నాయి. కల్లి వెట్టు గ్రామంలో సిద్దలయ్య స్వామి కొత్త గుడి నిర్మాణం భూమి పూజ త్వరలో చేస్తాము.. అని హామీ ఇచ్చారు.తలారి వెట్టు ఆంజనేయులు స్వామి గుడికి మర మ్మత్తులు చేస్తూ గుడికి కొత్తగా రంగులు వేయిస్తున్నారు.ఆనంద్ గిరి ఆచార్య జి గుడి ప్రాంగణాన్ని గుడి లోపల భాగాన్ని గుడి పై భాగానికి పరిశీలించారు. ప్రతి ఇంటి దగ్గర నుంచి డ్రైనేజీ కాలువలను శుభ్రం చేస్తూ గ్రామ ప్రజల సహకారంతో అనేక అభివృద్ధి పనులు చేస్తున్నారు. గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్ళి వారి సమస్య లు తెలుసుకొని పరిష్కరం చేస్తాము అని హామీ ఇచ్చారు. గ్రామం లో చేనేత కార్మికు లు యొక్క సమస్యలు తెలుసుకొని వారికి చేనేత వస్త్రాలకు గిట్టుబాటు ధర వచ్చేలా నేరుగా బట్టల దుకాణాలతో మాట్లాడి వస్త్రా లుకు గిట్టుబాటు ధరలు వచ్చేలా ప్రణాళిక సిద్ధం చేస్తాము అని మాట ఇచ్చారు.ఇందు లో భాగంగా గ్రామంలో ప్రజలచేత యోగ కూడా నిర్వహించారు.గ్రామంలో జరుగు తున్నటువంటి అభివృద్ధి పనులను లోక ఫౌండేషన్ లోక ఫౌండేషన్ వారు ఆనంద్ గిరి ఆచార్య జి అరుణ్ జి ఈ కార్యక్రమం లో తలారివెట్టు,కల్లివెట్టు,ఎంపీటీసీ, సర్పంచ్, తలారివెట్టు సర్పంచ్, పాల్గొన్నా రు. ఆనంద్ గిరి ఆచార్యజీ గ్రామంలో జరు గుతున్నటువంటి అభివృద్ధి పనులను దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు.

## రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ కు........

# కాంగ్రెస్ పార్టీ శ్రేణుల ఘన నివాళి

కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 14: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా కుప్పం నియోజకవర్గం కాంగ్రెసు పార్టీ నాయకులు స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూజలు చేసి ఘన నివాళులు అర్పించా రు. ఈ సందర్భంగా కుప్పం నియోజకవర్గం పార్టీ ఇంచార్జీ ఆవుల గోపి మాట్లాడుతూ రాజ్యాంగనిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్ ఉన్నత విద్యనభ్యసించి భారతదేశ సామా జిక పరిస్థితులకు అనుగుణంగా హక్కులు, రిజర్వేషన్లు వుండాలని భావించారున్నారు. కులవ్యవస్థను రూపుమాపాలని, అందరూ విద్యావంతులు కావాలని కోరుకున్నారు. వివిధ శాఖలకు న్యాయ,కార్మిక మంత్రి గా పనిచేశారు.కార్మికులుగా పనిచేసే స్త్రీ, పురు షుల కూలీ సమానంగా వుండాలని తెలి యజేశారు. హిందూ కోడ్ బిల్లు,మహిళల కు ప్రసూతి సెలవులు,ఆస్తి హక్కు వుండా లని కాంక్షిచారు. దేశాభివృద్ధికి,నిరంతరం కృషి చేశారు.అంబేద్కర్ ఆశయాలు సాధ నకు అందరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కుప్పం మండల పార్టీ అధ్య క్షుడు పి మున స్వామి,కుప్పం మున్సిపల్ పార్టీ అధ్యక్షుడు ఎం నిజాం, శాంతిపురం అధ్యక్షుడు సి నంజప్ప,గుడుపల్లి అధ్యక్షు డు కృష్ణప్ప,రామకుప్పం అధ్యక్షుడు సుబ్ర మణ్యం,ఎస్సీ సెల్ నాగరాజు,నాయకులు సుందరమూర్తి, ఇర్ఫాన్,మునిరామయ్య, సర్దార్,పలని వేల్ తదితరులు పాల్గొన్నారు.



## భారతీయ అంబేద్కర్ సేన ఆధ్వర్యంలో .....

# ఘనంగా బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు

శాంతిపురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 14: కుప్పం నియోజకవర్గం శాంతిపురం మండలం డాక్టర్ బాబాసాహెబ్ గురుకుల పాఠశాల నందు అధ్యాపకులు భారతీయ అంబేద్కర్ సేనఆధ్వర్యంలో ప్రపంచ మేధా వి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి జయంతిని ఘనంగా జరుపుకున్నారు. ఈ యొక్క మహోన్నతమైనటువంటి కార్య క్రమమునకు ముఖ్య అతిథులుగా మాజీ ప్రిన్సిపాల్ శ్రీనివాస్, భారతీయ అంబేద్కర్ సేన స్టేట్ సెక్రటరీ ఎం.బాలకృష్ణ పాల్గొన్నా రు.రాష్ట్ర కార్యదర్శి ఈ కార్యక్రమంలో బాబాసాహెబ్ అంబేద్కర్ గారి పోరాటా లను ఉద్దేశించి మాట్లాడుతూ,భూస్వాము ల నుంచి చిన్న కూలీలకు రక్షణ కల్పించా ల్సిందిగా శాసనసభలో ప్రవేశపెట్టిన కోటి వ్యవస్థ రద్దు బిల్లును ప్రజల్లో ప్రచారం చేసేందుకు మహారాష్ట్ర కర్ణాటకలో వేలాది కిలోమీటర్లు ప్రయాణించి ఉపన్యాసించి ప్రజల్లో చైతన్య జ్వాలను వెలిగించారు. అంబేద్కర్ అని అన్నారు. మాజీ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, బాబాసాహెబ్ అంబేద్కర్ ఒక కులానికో మతానికో పరిమితం కాదని, ఈ భారతదేశంలో ఉన్న ప్రజలందరి



హక్కు ల కోసం పోరాడిన మహనీయుడని, నిరం తరం అధ్యయనం ద్వారా ప్రపంచ దేశాలు సంచరించి అధ్యాయనం చేశారని,భారత రాజ్యాంగాన్ని రచించి ప్రజలందరికీ హక్కు లు కల్పించిన నిస్వార్ధపరులు భావసాహెబ్ అంబేద్కర్ గారు అని ప్రశంసలు కురిపిం చారు.బాస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అశోక్ కుమార్ మాట్లాడుతూ,న్యాయ ఆర్థిక శాస్త్ర పరిశోధకులుగా,అధ్యాపకులుగా,ఎన్నో ప్రపంచ దేశాల రాజ్యాంగాల అధ్యాయన సీలుగా రాష్ట్ర, కేంద్ర శాసనసభల్లో సభ్య డిగా, వైస్రాయ్ మండలి సభ్యుడిగా,స్వతం త్యానంతరం కేంద్ర క్యాబినెట్ మంత్రిగా, ఇంకా ప్రజా జీవితంలో వివిధ రంగాల్లో సామాజిక అనిచివేతకు వ్యతిరేకంగా పోరాడి తన అనుభవ జ్ఞానాన్ని రంగరించి అంబేద్కర్ ఎంతో శ్రమించి మన దేశ రాజ్యాంగాన్ని రచించారు అని, ఆయన బాటలో నడవాలని పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో బాస్ మండల అధ్యక్షుడు జయచంద్ర, నియోజకవర్గ నాయకులు శంకరప్ప, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నాగభూషణం, బాస్ సీనియర్ నాయకులు ఎల్లప్ప, స్కూల్ వైస్ ప్రెసిడెంట్, ఉపాధ్యా యులు, విద్యార్థులు,అంబేద్కర్ అభిమా నులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ యొక్క మహోన్నతమైన కార్యక్రమమును విజయవంతం చేయడం జరిగింది.

## అంబేద్కర్ ఆశయ సాధనకు....

## ప్రతి ఒక్కరు కృషి చేద్దాం

### : సర్పంచ్ గోవింద్



ఎస్ఆర్ పురం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 14: అంబేద్కర్ ఆశయసాధనకు ప్రతిఒక్కరు కృషి చేయాలని సర్పంచ్ గోవింద్ పిలుపు నిచ్చారు. సోమవారం భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి పురస్కరించు కొని వెదరు కుప్పం మండలం దేవళం పేట వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి భారీపూల మాల వేసి అంబేద్కర్ కు నివాళులర్పించా రు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశయలను ఆచరణలో పెడితే మనిషి మహనీయుడు అవుతాడు ఆ మహనీయు డే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ఆయన చేసిన సేవలను కొనియాడారు. ప్రపంచ దేశాలను అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని అమలుపరుస్తున్నారని అన్నారు. అంబే ద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేసి ఆయన ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసు కోవాలని అన్నారు.అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్ర మంలో దళిత నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సాక్షి విలేకరులపై కేసులు ఎత్తివేయాలి



కుప్పం,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఏప్రిల్ 14: రాష్ట్ర ప్రభుత్వం అక్రమంగా సాక్షి ఎడిటర్ ధనుంజయ రెడ్డి తో పాటు 6 మంది రిపోర్ట ర్లపై నమోదు చేసిన కేసులు ఉపసంహరిం చుకోవాలని కుప్పంలో జర్నలిస్టులు నిరస న వ్యక్తం చేశారు. ఆదివారం జరిగిన ఈ నిరసన అనంతరం కుప్పం ఎస్ ఐ,కి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజ హితం కోసం వార్తలు రాస్తే ప్రభుత్వం నిరంకుశ తత్వా న్ని ప్రదర్శించడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ప్రభుత్వం పత్రికలు,అందులో విధులు నిర్వహిస్తున్న విలేకరులపై దాడులు చేయడం మాను కోవాలని కోరారు. అక్రమ కేసులను తీవ్రం గా ఖండిస్తున్నామని తెలిపారు ఈ కార్యక్ర మంలో ఏపీయూడబ్ల్యూజే నాయకులు వెంకటా చలం, జర్నలిస్టులు జీవి రవికు మార్,హరి, నాగరాజు, ఉదయ్, గణేష్, రామచంద్ర, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల ....

## ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్..


## ఎమ్మెల్యే డాక్టర్ థామస్



ఎస్ ఆర్ పురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 14: బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ థామస్ అన్నారు. సోమ వారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ థామస్ నివా సంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమా లవేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ థామస్ మాట్లాడుతూ భారతరాజ్యాంగ నిర్మాత.. బడుగు బల హీన వర్గాల ఆశాజ్యోతి అంటరానితనం, అస్పృశ్యత పై అలుపెరుగని పోరాటం చేసి న సామాజిక విప్లవ యోధుడు.. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అన్నారు. అలాగే ప్రపంచ దేశాలు మన డాక్టర్ బి.ఆర్ అంబే ద్కర్ రచించిన భారత రాజ్యాంగంని రాజ్యాంగ ని అమరచేస్తున్నారు. అంబేద్కర్ మన అందరివాడు అంబేద్కర్ ఆశయాలను ఎమ్మెల్యే డాక్టర్ థామస్ కొనియాడారు.

## టిడిపి పార్టీ కార్యలయంలో ఘనంగా

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు



కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 14: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గారి 135వ జయంతి కార్యక్రమం సోమవారం రోజు కుప్పం టిడిపి పార్టీ కార్యలయంలో ఘనంగా నిర్వహించి బడుగు బలహీన వర్గాలకు ఆయన చేసిన సేవలు వివరించి అందరూ రాజ్యాంగమును అనుసరించి నడుచుకోవాలని అయన చూపిన మార్గంలో పయనించి సన్మార్గంలో ఉండాలని పిలుపు నిచ్చిన రాష్ట్ర ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్, కుప్పం నియోజకవర్గ ఇంచార్జి పిఎస్ మునిరత్నం, ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్,కడ పీడీ వికాస్ మర్మత్,మండల,నియోజకవర్గ స్థాయి నాయకులు,పెద్ద ఎత్తునా అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం అంబేద్కర్ విగ్రహంనకు గజమాల సమర్పించి, భారీ కేక్ కట్ చేసి, అన్నదానం చేయడం జరిగింది.




OWNER AND PUBLISHED BY DAMA VIJAYAKUMAR, PRINTED AT VIJAY PUBLISHERS AND PRINTERS
D.No. 1-176, ANJUR Village & Post, K.V.B.PURAM Mandal, PIN:517643, Thirupati District A.P. Mobile: 9440352036